గిరికుమారుని ప్రేమ గీతాలు

రచన:

(1920 — 1928)

873.
Checked '77

విశ్వనాథ సత్యనారాయణ

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి.

ప్రథమ ముద్రణము
ప్రతులు ౫౦౦

వెల రు 2—0—0

విజయ
1953

శ్రీ వసలక్ష్మీ ముద్రాశాల, విజయవాడ.

LIBB103B117

అస్మదీయ కంఠమునయం దాపుచుండె
నొక యెద్దోగీతి బయటికి నుబికిరాదు
చొచ్చుకొని లోసికెంబోదు వ్రచ్చిపోయె
నా హృదయ మీ మహాప్రయత్న మ్మునంచు.

విఫలిత పునఃపునఃకృతవివిధయత్న
భావిత ప్రచండబాధాతధావిదారి
తాస్మదీయ హృదంతరంబందుఁ దోఁచె
స్ఫురితసంఘుల్ల ననజపాశోణసంధ్య.

ఈ మహాసంధ్యలో శారదామయూరి
రమ్య కింకిణి కిణికిణి రభసపాద
మంజులవిలాస నృత్య సామ్రాజ్యలక్ష్మి
యగుచుఁ గచ్ఛపీ మృదుగీతు లనుసరించు.

త

ఈ మనోహరవీణ వాయించలేక
చేతమున నెంతు నే నశిక్షితుఁడ నంచు
నా లతాంగి విలోలనేత్రాంచలమునఁ
గదలు చున్నది దాస రాగాల మెరుపు.

ఈ విపంచికమీఁద వాయించుకోర్కి
ఎంత యున్నదో నైష్ఫల్య మంతవఱకు
తరుముకొనివచ్చె నా హృదంతర మదేలో
గాఢనిద్రారతుని సన్నఁ గలతవెట్టు.

అసలు మ్రోగునో మ్రోగదో ఆ విపంచి
ఏల మ్రోగదు నా దురదృష్ట మనుము

ఈ జనసమూహమునయందు నే శరీర
మాత్రముగఁ బోవుచుంటి నా మానసంబు
నమిత తృష్ణాలసం బంతకంత భూమి
మీఁదినుండి స్వర్గాసకి మెట్టుకట్టు.

ఏదో నన్ను వెంటాడెడు నెందుకొరకో
అగునో జన్మాంతరమ్మ్మలయందుఁ జేసి
నట్టి సంస్కారలేశము ప్రాణములకు
వేచుకొనియున్న యాశయేమో చివరకు.

౮

నిలుకడ యెఱుంగని వనాంత నిర్ఝరంబు
స్ఫటి నా భాన మీ శిలాదృతపక్షంబు
ననుసరించెడు జలజల మనుచుఁ బొంగి
ఒక్కబొల్చిన మిగుల దేమో చినరకు.

ఈ నిశీథిని నా చిత్త మెంతదూర
మరిగియున్నది తారక లడుగనటకు
నవతలే మున్న దని ప్రశ్న యడిగినాను
నవ్వుకొన్నవి తారకల్ నన్నుజూచి.

౫

నాకొఱకె సంపఁబడియె నీ నవ్య హేమ
మధుకలశమైనఁ గాని నాయధరబింబ
మెఱుగదా స్పృష్ట వగచు చే నిట్లు లుండఁ
గ్రాగి నీరగుచున్న దా కలశేషుధువు.

అచ్చమా మహదానంద మనుభవింపఁ
జాల దీ శరీరము బాధ సమ్మిళితము
కావలయుఁబోలె నున్నది

ఈ మరందసమ్మిలన మ దేల యచ్చ
మైన విసమునె తెమ్మ యీ మాసిసి యది
క్రోలగలదునుమీ కాలకూటనహ్మా
కలిత మటవె రత్నాకరగర్భసీమ.

ఈ భవత్రోఢ లజ్జారుణేక్షణముల
మొగము నాయది కనవచ్చె ముక్తసంగు
డైనవానిదిబలె నప్రయత్నఁ డైతి
నైహికాముష్మికముల మధ్యమ్మునంచు.

అరుణ దృషదాభ నిషకృపాపాంగకిరణ
భిదుర శతధా వినిర్భిన్న హృదయశకల
ములను గూఢమనఃపాత్రమున నమర్చి
పశ్చిమాశాముఖుండనై పయన మైతి.

ఈ లలితసృష్టి యేమొ యీ పాలకడలి
యందు గెరటాలు లే వట యిందు నెంత
వఱకు నేగిన హృదయంబునఱకె గాని
పాలు పొంగవటే యెంత బాలునకును.

ఈ లలితసృష్టి యేమొ యీ పాలకడలి
యందు జలజంతువులు లే వటైనగాని
పాలు తిండిగఁ బెరిగెడి ప్రాణులైన
నెదుగునో యేమి చిత్రమో యెవ్వ డెఱుగు.

ఈ లలితసృష్టి యెట్టిదో యిందుమిూఁదఁ
బాపసెల్లా పరచి నిద్రపట్టకున్నఁ
బట్టినట్టు నటించఁబొల్పరచు నటవె
ప్రథిత యోగ్యంతరంగేశు పద్మనాభు.

౮

మొదటిసారి నా యొడ్డదంలో ముల్లు నాటఁ
బడి మహాశూలమునుబోలె బాధపెట్టె
దేహము భరించుటయ కష్టమై హృదంబు
రాశి బాడబవహ్ని పరాక్రమంచె.

అది మొద లనంతములుగ నింపు దిగఁబడిన
శూలములు ముళ్ళనోలిక సుంత బాధ
పెట్టి యంతట శాంతించు వెనుక ముల్లు
కలఁకిడిన నంతగా బాధ కలుగబోను.

ఇంకఁ గొన్నాళ్ళవునయేని యింతమాత్ర
మైన బాధయుఁ గలుగనియట్లు తోఁచు
నప్పుడు నిశాతబాణము లయినగాని
యెదపయిన యోగ్య మగు నేమొ పదునువెట్టి.

౯

అప్పటికిఁ జిన్నవాఁడ ననంతమైన
యీ హృదయశల్యబాధ నే నెఱుగ నసలు
తిరుగుచుంటి మధుస్రవంతికల లోనఁ
బొరలుచుంటి మొయిళ్ళ గుంపులకుఁబైన

అతి విచిత్రమ్మయగు సిప్పు డది తలంచ
నే నొక వనాంతరుచిరమున నీమ లాడు
చప్పు డొక పాటపాడితి నందులోని
యర్థ మిప్పటి నా స్థితి కతికిపోవు

ఈ సశీధిని నాచిత్త మెంతదూర
మరిగియున్నది తారక లడ్డువఱకు
అవత లేమున్న దను ప్రశ్న యడిగినాను
నవ్వుకొన్నవి తారకల్ ననుచూచి.

౧౦

ఇంతలోన వికాసమ్ము లింతలోన
నీలనమ్ము లీ శ్యామవేళ బాగ్గి
శాగగనలంబి నీరదచయముతోడ
నా మనోవికాసనీలనములు వోలుచు.

సకష దృషదగ్రమునఁ దపసీయ రేఖ
నలె జలదగర్భ విద్యుత్ప్రభల్ గనుఁగొని
నేను స్మరియించుచుంటి వినీలమైన
ప్రణయినీ నేత్రముల సితాపాంగరేఖ.

సాంధ్య నృత్యదీశ్వర మురజమ్ములో లె
గర్భఘూర్ణిత మంధరగర్జఁబోలుచు
నీ జలదమాల చూచి నా హృదయమందుఁ
బ్రణయ మధురగీతమ్ములు బాహిరిల్లు.

౧౧

అతఁ డొకవీణ నిచ్చె నా కది సజీవ
మా విపంచిక శ్రుతులంచు నమృత మున్న
దది నదించిన నా దేహ మమృతఖండ
మది నదించద నా దేహ మనఘధూళి.

నా పురాకృతపాప మేమో పలుకద
యా విపంచిక నే నెంత యార్తిపొంది
దాస తంత్రులు నిూటిన దాసపైనఁ
బట్టలేనంత కోపము వచ్చి నాకు

శిథిలమైపోవనీ విపంచిక యటంచు
విసరివైచితి దానిఁ బృథ్వీతలాన
నపుడు తెలిసేను నాయాత్మయందు దాని
తీవ్రఘాతమ్ము వచ్చి ప్రతిధ్వనించె.

౧౨

ఈ కెలన శరత్పూర్ణిమానృతశశాంక
లలితరోచిర్విలాన మా కెలన ఘోర
ఘనతరాంధకారచ్ఛటాక్రాంతభూమి
అందు సగ మిందు సగ ముంటి నవుర నేను.

ఈశరత్పూర్ణిమా చంద్రికా సుధా మ
రీచిలో నున్న నేను స్ఫారీభవన్న
వీనశేంపాలతాకృతి పూసయుంటి
ఈ సగము నాకు నాకె కన్పించఁబోదు.

ఉగ్రరాహు చంద్రార్ధబింబ గ్రసనము
వోలె నున్నది నాస్థితి.

౧౩

స్నేహపూరితమైన నా చిన్నప్రమిద
లోన నెంత యత్నించి వేలుంగలేము
వర్తి యతిపునీతమైన్నైన పైడిపత్తి
అస్మదీయ మహాభక్తి యపరిమితము.

ఈ ప్రదీపికాకాంతి దిగిభసమూహా
గండఫలకంబులం దలంకార చిత్ర
వల్లులై వెల్లు నని లోన బ్రిమసిసోతి
నకట దీపిక మొదల నంటుకొనదాయె

అంటుకొనె నేని యీ దీప మణిశయిత ర
సాతలోత్పుల్ల ఫణిఫణాచ్ఛవి వినూత్న
ఘన చలద్రత్న మగుచు శిఖావితాన
కాంతిచయమున నూర్ధ్వలోకములు ముట్టు.

౧౪

అమృతమూర్తి ప్రేయసి వదనాంచలమున
మందహాసోదయం బగుమాడ్క నాకు
చిన్ని పూదోటలోఁగూడఁ జివురులెత్తె
నీ వసంతప్రభావమ్ము నేమిచెప్ప?

ఈ పువుందీవబోదెలో నిల్చె ముడుచు
కొను భుజగమనై నిమగ్నయోఁ గోరికలను
ఓలి సొగసు నా ప్రియురాలివోలె నీ ప్ర
సూన వనలత నాకు శుశ్రూషచేయు.

ఇది మహాగ్నిష్మబుత్తువు నా యీ శరీర
ముడికిస్తాయెదు నాలుక పిడచకట్టు
రమ్యమాకందపత్రతోరణము లున్న
నీవు చలివేంద్రంలో వచ్చి సలచినాను.

ఒడ్డు లుఱలిన యమృత మోహో! అయోగ్య
మీ శరీరమ్మునై ప్రవాహించినావు
ఈ భవత్కృప జీవనాహినియ యన్మ
నా ఘటము కాలశిఖభిన్న మగుదాక.

అట నదృశ్యమ్మ యగు ప్రవాహమ్మునోటఁ
బొలములై భావిసమయ లాంగలము తగిలి
యీ ఘటవిభిన్న శకలము లేమిభావ
ములు కృషీవలు హృదయసంకులము లగునో.

౧౬

ఈ విలాసాధిక జ్యేష్ఠ మెండ మండి
పనలు తొలిసంజ రేకలు పర్వినంత
మధుర సీమంతినీ చారు మందహాస
వాసనలు చిమ్మ వెన్నెలల్ గాసె బళిగ.

చూచుచుండ విలాసపు చూపు లొదవెఁ
గన్నుగవ చిట్టచివరి భాగములయందు
సాంధ్యశీతలమైన యీ చల్లగాలి
ముద్దు టిల్లాలి నగ్నోక్తి ముచ్చరించు.

కడు విలాస మీ నెన్నెల కాల్వలందుఁ
దేలియాడు తరంగ వీధికల నడుమ
నా ప్రణయ భావరాజహంసీప్రయాణ
మమృత మాధుర్యపుం ద్రోవలంటి నడచు.

చరమశీతల మగు దివాచ్ఛాయలందు
నీ నడక కొంచెముగ స్పష్టమైనయటియ
ప్రణయసూన పరీమళవ్యాప్త దేహ
కృత కుతూహలులము పులకితుల మేము.

ద్రుతదినాంతసంధ్యా నటల్లోకనాథ
చరణజసిత రావమ్ములు గిరులుకొన్న
నీ యురుమ్మోనఁ గలసి ధ్వనించు చుండె
మా హృదంతరమ్ములు నీలమస్పృణమూర్తి.

ప్రణయినీ నీల నీరజాభముల కనులు
కాటుకయుబోలె గగనమ్ము క్రమ్మియున్న
నీ గొడుగునీడల నొదిగి నిలచినాము
శైత్యముగ్ధప్రభూ! నవాషాఢజలద!

౧౮

ఆ జగదతీత తేజోవిరాజమాన
మైన నేత్రాంతరమ్ముల నగసి యరసి
కొన్ని జన్మంబులకు మున్న నన్ను నేన
చూచుకొంటిఁ దత్సాయోగశుద్ధశీలు.

ఆ ప్రణయ దివ్యశయ్యపై నవధరించు
నంగనాథుఁడ నూహకురాని సుఖము
లేమొ యసి చూచులోనఁ ద్రపామధురిమఁ
గలఁగి చూపు సైశ్చల్యంబు గలఁచివైచె.

౧౯

ఏ నోము సమీకరభాలుఁడ నీ ప్రసవము
నాపు సమభాగినిగఁ గూర్చినా డతండు
మా పరస్పరమ్మును స్వల్పమాత్రమునన
పులకిత బ్రహ్మపథమునఁ బోవఁగలము.

ఈ యనంతపథమ్మున నెంతదూర
మరుగుదుమెం మాకె తెలియని దది, తలంపు
నందగారాని కడల సంధ్యాసమయపు
టరుణరోచులలోన వాహ్యాళి మాకు.

ప్రాగుదిత చంద్రబింబముపైనఁ దరక
కట్టినటు లున్న కొత్తమేఘుంపు తునుక
మమ్మ్మ ర మ్మను చున్నది మాటి మాటి
కచ్చటికి మేము నేఁడు ప్రయాణ మగుట.

౫౦

నేను పసివాడ నప్పుడు నిత్య బాల
లీలకొఱకు నొక్క గులాబి పూలమొక్క
నాకుఁ జూపించి యిది నీది "నాయనా" య
టంచు నా యేడు పుడిపె మా యమ్మ దిద్ది.

అదియ మొద లా గులాబిమొక్కన్న నాకు
నాది యనుభావ మేలనో నాటుకొనియె
నల దిగంతమందలి మరుదంకురములఁ
బిలుచుకొనివచ్చి దానికి వీనఁజేసె.

ఆ మొలకగూడ దై నందినాభివృద్ధి
పొంది యొకనాఁటి ప్రొద్దునఁ బూవుపూచె
అందులోని తుషారమ్ము లమృతఘనుల
టనియె మా యమ్మ తన కది యాయు నంట.

౨౧

నేను నీరమ్మ్ నామె 'భుని' యిరువురము
పోయిపోయి చొచ్చితిమ యంభోధిలోన
నంబుధియుఁగూడ తానె మే మన్నయట్లు
గౌరవముచేసి తనలోనఁ గలుపుకొనియె.

అలసి యీ నిగ్గర తటంబునందు నేను
విశ్రమించితి ననడేనతాశ్రమమున
నామె యాతిథ్య మొసఁగి నా కమృతమైన
యీ ప్రసవ మిచ్చి నన్ను రక్షించు మనియె.

అది యనుభవింతునా నలదా యటన్న
సంశయ కృశానుకీలల సమసిపోయి
దృఢ వినిశ్చయచ్యుతుఁడ నా దివ్యసుమము
వాసనలుచూడనే చూడఁబడియె ననుము.

అది మొదల యీ ప్రసూన మంతంత వాడి
వత్తలై పోవుచున్నది వనరమ యయ్య
డెంచి పూవునుగూర్చి ప్రశ్నించు నేని
యే మని వచింపవలయునో యెఱుఁగరాదు.

౭౩

ఇష్వాకమును బ్రయాణమై యేగియేగి
చంద్ర బింబమ్ములోఁ జొచ్చి చనుచు నందు
నొక వినగ్మల నిష్ఠురిణ్యాజ్వలాంబు
నిచయపూరమ్ములందు మున్నితిసి పోయి.

ఆ ఋురిణి యెంచ పుట్టెనో యసి యెచటికిఁ
బోవునో యస సంశయంబులు ఘటిల్లి
యిష్వాకము సఖునంకల నేగినామ
ఎంత యేగినఁ దుద కాసపించలేదు.

సోవుచుండ నే నొక నీటిబొట్ల నయితి
ఆపయిన గొస్ననాళ్ళకు నంబుకణమొ
కండు నను చూచి 'నదిమొఖల్ కాసపించ
లేదని' వచించె నది పట్టలేదు నాకు.

ఒక విచిత్రమ్మయైన స్వప్నకథ నీకుఁ
జెప్పె దన అది ప్రళయనిశీథ మంట
పొంగిపోయి సముద్రాలు భూమియెల్ల
బుసబుసను నుర్వ్వలో ముంచిపోయెఁ నంట.

నాల్గుదిబ్బలు మిగిలియున్న వఁట యందు
నల్వురము నీవు నేనును నా జనకుఁడు
నా సఖుఁ డొకండు నిలిచియున్నా మఁట ప్రళ
యాతిభీకర మఁట గగనాంగణంబు.

ఇంతలోఁ జూడ మిగిలినా మీవు నేను
నిఖిలవర్ణాతి భీకర స్నిగ్ధము లగు
ప్రళయ మేఘకాంతులను గన్పడియు నీవు
కన్పడవు తుద కేన యొక్కఁడ మిగిలితి.

౨౫

అమృత నిభృతమ్మ్మైన నీ యచ్చులందు
నఖిల విశ్వము నవ్వుక! నా కగపడు నటు
ఈ విశాలమ్మ్మయిన నీ యీ విలోచ
నములలోనఁ బ్రతిఫలించె నా హృదయము.

ఈ మహావిశ్వముఁ బ్రతిఫలింపఁజాలు
మన యనంతత్వ గర్భిత మధురభావ
ధునికి జన్మస్థలంబు నా తనువు నిదియు
నా జనసిగర్భమున కల్పమై జనించె.

అస్మదాదిక రేణుసహస్రములను
దన మహాగర్భమునయందుఁ దాల్చియున్న
ఆయమ యనంతమూర్తి నా కనవగతము

౨౬

ఈ ప్రణయపయోరాశి మధించినాను
ఆశ కవ్వపుగిరి మనస్సహీపతిగను
తరచి తరచి బలమ్మెల్ల దరిగిపోయె
తరచి తరచి భుజమ్ములు విరిగిసోయె.

ఆ పయోరాశిలోఁ ద్రిలోకాతి భీక
రముగ విషవహ్ని హాలాహలము సముద్భ
వించె నది యోర్వుగలిగి దేవీ గళమ్ము
నందు నిలిపితి నేను జ్ఞానాకృతి నయిఁ.

అది గళమ్మున నిలిపినయపుడె నీవు
నేను నొకటైతిమే పురంధ్రీ! శశికళ
సాంద్ర శిశిరముగ్ధ సుధారసస్రవంతి
మన శిరస్సులఁ దాండవించెనె లతాంగి.

౨౭

ఏ నొక ప్రవాహగామిని యీది యీది
మొదలు తుదలేని యీ మహాంభోధియందు
నొక సముచ్ఛితశైలతుంగోర్మినలన
నీ యుదారతీరమునకుఁ ద్రోయఁబడితి.

దివ్య జంబూనికుంజ ప్రతిహతభయము
లగు ధునీమతల్లీ తరంగాశ్వసితము
లైన యీ భూమిఖండములందు నీవు
నాకుఁ గన్పించితి సుధా రసైకమూర్తి.

మఱుల నీదగఁబోయిన మనలఁజూచి
శరధి శాంతతరంగమై స్వచ్ఛవారి
శిఖర డిండీరసౌధ సుస్థితిని జేర్చి
లాలనముచేసెఁ బొత్తు బాలలవిధాన.

ఇచట నొక పెద్ద యంబుధి యచట నొక్క
పెద్ద యంబుధి యీమధ్యఁ బృథ్విమార్గ
మది ద్విపాగ్న్యంబులందుఁ దారాధ్వనికష
శిఖర మగు వృక్షతతిచేత శీతలంబు.

ఆ పథమ్మున నీవు నే నరుగుచుంటి
మన్మదీయాననాబ్జంబు లమృత మధుర
ముగ్ధ దివ్యగీతములచే ముఖరితములు
పథ మతి సుగమ్య మయ్యె నీ పరమకరుణ.

ప్రాగ్దిశాయాత మృదు మందపవన ధూత
మైన యీ తరు పుష్పంబు లంజలిగొని
సాచి నవ్యస్మితాకృతి వేచియుండె
నమృతధుని! యపాంనిధి మన యాగమనము.

అ౯

నే నొక ప్రసూనమాలఁ బూసితిని జేత
నా ప్రితిసుమంబునంకు నే ననఘుఁడంతు
గ్రధితములు సిందు వరుసగా తొరకములు
కోరకములు కుట్మలములు కుసుమములును.

మొదటి మొగ్గలు నీకృపాముగ్ధ దృగ్గ
భ్స్తి యెరుగమి వికసించి పరిమళించ
నచటివి భవత్కృపాలోకనాశచేత
నగ్గవికసితమ్ములు తుహినాంశువదన!

ఈ చివర గ్రుచ్చఁబడిన పూ లెల్ల విరిసి
నీ వదన చంద్రమండల నిస్రుతౌమ్య
తాభిషేచనమునఁజేసి యాశేలంచు
ధృత మధుస్రుతిఁ దేంట్ల కాతిథ్య మిచ్చు.

30

ఈ మహావకాశమ్మున కిచట నేను
అచట నీవును నిలచి మోహన దృగంత
మాలికా ప్రసారమున నీ మధ్య నున్న
సీమ పుష్పమయమ్మొగాఁ జేసినాము.

ఒకరి నొకరము కలసికో నురికి యీ ప్ర
సూన పూర్ణావకాశమ్మునొనఁ జొరఁగ
సర్వ్వరమును పుష్పాకృతు లెనసి లుప్త
భిన్నరూపులమై విడంబించినాము.

తెలిమొగిలు గుంపులోని నిగ్గులవితాన
విరిసిన యచంద్ర చంద్రికా విమలరోచు
లొలసి మనపైన నొక్కరి నొకరిలోన
నీ పవనచంద్రికలు గ్రుచ్చి యెత్తుచుండె.

30

తూర్పు కనుమల వరుస చంద్రునకు దాకు
శిఖరముల చాలుతో సుధాసిక్త మయ్యె
నా శరీరమ్ము సిక్త మైనది భృశమ్ము
అస్మ దారోహణావరోహణములందు.

అమిత వేగాన గిర్యుపత్యకము లెల్ల
గడచిపోవుచు శిఖర శేఖరములందు
శిశిర నవమంజుల స్పృహ్మచేత సొలసి
యమృతమూర్తిస దస్మయత్వము భజింతు.

ఇన్ని శిఖరంబులందున నేగి యేగి
యీ మహాస్పర్శ సుఖ మెలా యెఱుగలేన
ఉన్నతోన్నత మీ శిఖరోజ్వలాగ్ర
సీమ శశిలోన నీవు తోచితివి నాకు.

౩౨

సూర్యుఁడను నేను ప్రాగ్దిశా సుందరీ ము
ఖారవింద సుందరతిలకాకృతి నయి
యుదయ మందితి నా కోస మెదురుచూచె
విడిలు రేకల నీ ప్రొద్దుపొడుపు పూవు.

ఓ దయాస్తనగంబు స్వోద్యోజ్వలిత పి
శంగవర్ణ సుందర దళచ్ఛవులచేత
నామెయును ముగ్ధశిర కరాలి నేను
ఒకరి నొక్కఁర మనుసరించుకొసినాము.

మా పరస్పరాలోకన మధుర దీర్ఘ
రమ్య సుందరాపాంగ సూత్రములచేత
ననిలపథములఁ దేజోమయమ్మలైన
ముళ్ళుపడెఁ బృథివ్యాకాశములకు నేఁడు.

33

ఈ సుధార్ద్రశాఖానది యేను కలసి
కొన్న యీవెడ గుబు తిడికొన్నఁగాని
ఆ పయిన నేన ప్రవహింతు నధికమూర్తి
నామె యే మాయెనో తెలియంగరాదు.

వేగ మూగి శాంతమ్మునగా నేగుచుండ
నేను శారద స్వచ్ఛ విజ్ఞానమూర్తి
నామె నా యట్టయడుగున నణఁగియుండఁ
బోలు చిక్కణశ్యామ జంబాలమూర్తి.

జలనిధి ప్రాంతమద్వీపార్ణములయందు
బంగరుం బచ్చకంకెలు వదలి సొగసు
చాలుకట్టిన యీ రాజనాల పైరు
నందు నామె ముమూర్తుల నవఘళించు.

ఈ నవవసంత సమయ మి ట్లేగుదెంచి
చిఱుత పువుఁదోఁట లెల్లలఁ దిరుగు పరిణయ
ముగ్ధమూ ర్తిని మత్పదాంభోజములను
వికసిత సుమాతిథేయ మర్పించెఁ జూడు.

యుగయుగాల వసంతపుటూఱపు లెల్ల
దాచికొని భావి మధుసుసౌందర్య చిహ్న
గర్భితమ్మైన యీ సుమకాండము లిని
దివ్య యౌవనవతులట్లు తేజరిల్లు.

ఆతిథేయమ్మ్మగా లబ్ధమైన యీ సు
మప్రకాండమ్మ్మ సమకూర్చి మాలఁగ్రుచ్చి
ఇది భవత్కంఠసీమ నర్పించినాను
నీవు ధ్రువమండలంబున నిలచినావు.

3౫

నీ నిజస్వరూపమ్ము ధ్యానింప నెంచి
విశ్వ వస్త్వంతరమ్ముల వెదకి వెదకి
కొనసకు నా హృదయాంతర కోటికస్థి
పైన సూక్ష్మాకృతిని నిన్ను నే నెఱిఁగితి.

నేను ప్రాపంచికముగ ననేక కార్య
లగ్నహృదయుండఁబోలె నెల్లరకుఁ గానఁ
బడుదునే కాని దేవి! నా భావ మెపుడు
సత్యలగ్నంబు నీ పాదనీరజముల.

3౬

నీ వియోగ మ్మాటంచు నే నిక్కువమొగ
నెఱుఁగనే యెఱుంగను నాదు హృదయమ్మే
నీ వక్కృత్రిమభావనా నిశ్చితాత్మ
వెల్లపుడు మూర్తికట్టితివే యటనుము.

ఇది యెచటనుండి వచ్చిన దీ వియోగ
వహ్ని యెచటి దీ సంయోగభావశాంతి
దేవి! నీ గీతములు పాడి దివ్యమైన
నీదు సంయోగసుఖవార్థి నీదుచుంటి.

ఎపుడు నీ పాటలే నాలపించలేనో
రవులుకొనును నాదు హృదంతరమునయందు
నీ వియోగాగ్ని యపుడు.

32

ఈ పవిత్ర కార్తికిక సంధ్యాపదముల
నోలయు జరతాతపములఁ గృతోపవాస
కార్శ్యమునఁ దూలిపోయి నాకాళ్ళు సాంధ్య
నృత్యదీశ్వరు సివి తలపించు నెటులు.

ఈ పవిత్ర సంధ్యాకాలనృత నవారు
ణాంశువులు శశక్షతజ రమ్యములు నాదు
మేనఁ జందనమునుబోలె మెత్తఁబడియెఁ
గనులు నాయవి సిప్పాకల్ గ్రక్కఁ దొడఁగె.

భవ మహాపూజఁ దన్మయభానమందు
నాపయిన నీ కటాక్ష సంతానలహరి
ఇంతి! నీవు దోసిళ్ళతో నెత్తిపోయ
శివ శిరఃప్రదేశకృతాభిషేక మయ్యె.

3౮

ఈ యుషఃకాల శీతవాతోర్మి లేచి
కృష్ణవేణ్ణా సరిత్తుల్యఁ గృతసమజ్జ
నాతిధౌత శరీరులమై శివార్చ
నోపవాసవ్రతం బూని యుండి మనము.

భుక్త పూర్వాహ్ణవేళకుఁ బోయి భక్తి
మోసులెత్తఁగ నా సంధ్యముగఁబొనర్చి
నట్టి శైవ మహాభిషేకావసాన
మునను గర్పూరహారతి పూనినాము.

ఆ మహాఖండ హారతియందు దీప్త
మైన యిలువేల్పు విశ్వేశ్వరాచ్ఛలింగ
మందుఁ బ్రతిఫలించిన మన యాకృతు లివి
అర్ధనారీశ్వరభ్రాంతి నావహించు.

పాతరమృతసిష్యంది నీరజమృదుతర
నవ్యతనువల్లి సిండఁ జందన మలంది
మద్భుజాశ్లేషితాంక సంవలితమగు గ
ళమ్ము కాలాగురుకళంకితమ్ముచేసి.

కమ్రికస్తూరికాతిలకమ్ము దిద్ది
ఫాలసీమ, బంగరు చంద్రవంక పొదిపి
దీర్ఘ రమ్యసీమంతవీధికఁ గనులను
గృప విభూతిరేఖలను దీర్ఘికరించి.

నీ యెదుట నిల్చి నిన్ను ధ్యానించుచుండ
మార్గశీర్షపు భూధ్రపమాణమైన
మంచు మత్తనూవల్లి కాంచలముల
మసలుచున్నదిసూవె సంబంధమోలె.

౪౦

ఈ నిభృత పవిత్రైకాదశీ నిశాపశ్చి
శాంత శ్రీకాలనాథ పూజాసమయము
లందు ముఖమండపమునందు నండజీనలె
నా ప్రదీపము వెలిగించినాను నేను.

ఇవియుఁ జెంగల్వ మొగ్గలో శివకషాయ
పులకిత జటాగ్రశేఖరమ్ములో ప్రదీపి
కలు శివాలయముఖ గృహజ్వలితములయి
దివ్యతారక లన్న భ్రాంతి కలిపించు.

అస్మదీయ ప్రదీపికాభ్యంతరమున
ప్రజ్వలితమైనయది పరబ్రహ్మదీప్తి
దేవి! తావక కరుణాప్రదీప్తివలన
నీ సమాగతేతరజను లెఱుకలేక.

౪౧

నీ పయినఁ బాడినట్టి నా సభృతగీతి
పాడుటయె పరమార్థ మా పైన దేని
అందుఁ బ్రత్యక్షరమ్ము నీ మందహాస
బాల చంద్రాతపములలోఁ బ్రజ్వలించు.

బాలకులు మూగి వెన్నెల వత్తికొరకు
శిష్ట దృష్టులు వెదుకాడు చందమునను
ముగ్ధహృదయులు నా మిత్రములు మదీయ
గీతికార్థమ్ములకు వెదకెదరు దేవి!

అల్పబుద్ధు లజ్ఞాత దివ్యాస్మదీయ
భావ లీ దురదృష్ట దేవతలు వచ్చి
ముగ్ధహృదయుండనైన నన్ మోసగించి
నా హృదయగీతి లాగుకొన్నారు దేవి!

విమల మృదుగీతి వైఖరుల్ విస్మరించి
విస్మరించిన దిగులులో వేదురునయి
మత్పురాగీతికాంచల మార్గములను
దిరుగుచుంటి నున్మత్తుని కరణి నేను.

భవదనంత భావములఁ ద్రిభాగశేష
మైన యీ దీర్ఘ హేమంత యామినులను
గలతనిద్దురలో స్వప్నకలనచేత
నీవు సాక్షాత్కరించుచుంటివి లతాంగి.

పృథివియంతయు నీ పాదపీఠముగను
నలవరిచి యనంతాకాశ మావరించి
అసల వీచికా స్తంభన మాచరించు
నిన్ను సేవించుచుందు రగ్నీ వరుణులు.

రర

ఈ గవాక్షంబునుండి నాపై గవిసిన
వీ యుషారేఖ లివియు మర్త్యేయసీ ప్ర
భాతవేళా శిశిర ముగ్ధపంకజాత
మృదుకర స్పర్శవోలె న మేలుకొల్పు.

మీలితాక్షుడనై నెజ్జ మెదలుచుండ
దెలివిపొలముల సొగసుచెల్లలకు దగిలి
నా మనసు నేదో యొక్క యజ్ఞాతపూర్వ
మైన యనుభూతి కలిగె నా యంతరాత్మ.

అ సమేషార్థమున భాసమయ్యె నాకు
గతవిభావరీ సుఖదుఃఖఘటన లెల్ల
స్వాప్నికము లని సత్ప్రకాశమున సంక
బోదు నను పులుగడిగిన ముత్తెమట్లు.

రగి

ఈ ప్రణయగీతి చిత్రమే యేరితోడ
నైన నే నుండ దగ్గరకేనిరాదు
నాదు నేకాంతమునయందు నన్ను మరుగఁ
జేసినది హావభావ సుస్త్రీలచేత.

ఆ మధురగీతి నేను నేకాంతగోష్ఠి
నున్నయప్పుడు నీవురా నొక్కయింత
కొంక వా గీతిసతి త్రిపాకోమలాత్మ
అది మనము నర్మగోష్ఠి నున్నప్పుడు రాదు.

రక

అమృత తీర్థంబునం గ్రుంకులాడఁబోయి
యీాదనుక దేవి నీవు రాలేదుమీావె
నీకయి శశాంకమృమయీామినీపరీమ
ళానిలములలోఁ జూచుచున్నాను నేను.

రంజితాధర తాంబూల రక్తిసుంబు
చిఱునగవు తెల్లదనముఁోఁ జిటిలిసోవ
నెదురుగాఁ దోఁచి నాకు నందిచ్చినావు
చిన్ని శిశువునుబలె తీర్థసేవఫలము.

అరయ నందీశ్వరుని యీాష దంకురిత వి
షాణయుగరమ్య మూర్థ దేశంబుఁోలె
హైమజలదంబు కొసలఁ గోరాడుచుండి
చల్లనయ్యే మాయెడల నీ చంద్రరేఖ.

ఏ డెసిమిదేండ్ల కూకటు లెమగరాని
కుట్టిసోలిక భావముగ్గుఁడను నేను
ఎప్పుడేసి నముగ్గుడనేసి యితర .
జనుల సంఘర్షణ ప్రతిచ్ఛాయ లవియు.

కాదయేని చేమంతి ఆఘ్రాణయోగ్య
మైన సన్నఁ జుంబింతు నేలా! విలాస
మొలుకు సనుఁ జూచి యానంద మొందలేక
చెలువు ఱెక్కల విడిలఁదీసెద ని దేల.

౪౮

నీ వసంతభావాలయవై విశాల
భావసామ్రాజ్య మేలుచున్నావు దేవి!
నీ కృప నదెంత భావమేసియును సుపరి
చితమ యట్లులఁ దోఁచు నా చిత్తపీఠి.

ఈ ప్రణయ భావగీతము లివియు నీ కృ
పాతిశయమునఁ బూవులేనట్టిచోటఁ
దావియును క్రొమ్మొగిలులేని తావునందు
శైశిర పృషత్పరంపరల్ సంతరించు.

రగ

శ్రీదమై శాంతమై నమ్రాచీనమైన
యవ్యయపదంబు నందు సింహాసనమున
నీ వధష్ఠాత్రి వేలుచున్నావు కమల
పవనములు వీచు నీ పదాబ్జములనుండి.

అకట! కామాచులైన యీ యారు పర్వ
తములు వచ్చినవే నచ్చుదారికడ్డ
మిన్నదినములుగాఁ బ్రయాణించుచుండి
మవ్యయపదంబు పొలిమేరలైనఁ గనక.

శం

ఇవి మహామోహపుంభూము లిచటనుండి
వివిధకష్టంబులు ననుభవించినాడ
అచట ముక్తి పొలాలు సంచెచటఁ జూచి
నను సుఖాలె పరిమళించినవి భృశేమ్మ.

ఎంత యెంత కష్టమ్ములకేని మెఁగ్గి
ఎన్ని మోహాలనైన జయించినాడఁ
బూర్ణయత్నమ్మ్మచేసి యీ ముక్తిపొలము
గట్టుసైతమ్మ్మ కొంచెము గదుముకొంట.

ఇరులు గ్రమ్మ్మ నీప్రొద్దున మఱలఁజూడు
గదుముకొన్న ముక్తిపొలాలు వదలిపెట్టి
గెలుచుకొన్న మోహాల నేలలకు వంగి
అకట! సాలోచనాత్ముఁడ నైతి సిట్లు.

౫౧

అతివ! యీ కుండ మూది సత్యాగ్నిహోత్రి
నైన నాదు కర్మిష్ఠిత కగు సహాయ
పడెద వీ సొగపొయి నా పలితనేత్ర
కోణములు జ్యోతులై వెలుంగు గృహాలక్ష్మి!

వచ్చిన వసంతమల్లికా ప్రసవదామ
ములును మంచిగంద మ్మంజలుల ఘటించి
ఆహుతిగఁ జేసితిన యిమ్మహాగ్నియందు.

కనుగొనినవారు నను వసంతుని సుమాస్త్ర
గుటీచి యజ్ఞదీక్షితుఁ డనుకొనిరి గాని
గేస్తురాలవు నీవ యగ్నిసమకూర్వ
నగు నిజానికి కర్మిష్ఠి నని యెఱుఁగరు.

౫౭

పగలె రాతిరనలె తమోభయదమయ్యె
గగన భాగగర్జిత మేఘ ఘటలనలన
గురియుచున్న వర్ష మ్మిది కురియుచుండె
నేగుచున్న నే నిట్టుల యేగుచుంటి.

పటపట పెగుల్చుకొని నేలపైకి దుమికె
నేమొ యీ మిన్నులచ్చోట నీ శక్తి
ముత్పులకమయ్యె నే నుఱి కూహాసేత్రు
పిడు గ డెట్లుండు నాపైన బడునయేని.

ఆర్ద్రవసనాంత పిహితోత్తమాంగుడైన
యేను నభిసారికంబలె నేగుచుంటి
నా చను పరిశ్రుతపథ మెచ్చటో

ఈ విలయవాత వర్షపాతావసరము
పూర్వ కార్తాంతికాదిష్టమును సుదీర్ఘ
మైన మన జీవితంబున యంచు సంది .
యములు కలిగింపఁ బడుచుండె నమృతమూర్తి.

ఈ విలయవాత వర్షపాతావసరము
నంచు మన పురాకల్పితమైన ప్రణయ
సౌధ మట్టిట్టు కదలి భూస్థలిఁ బ్రపాత
మగునో యను సందియమ్మున న్నానరించు.

ఇతడు విలయాధినేతకాదే శశాంక
మౌళి యీ దేవదేవు దివ్యాలయమున
నాంది పీఠముకడ భావనాప్రకల్పి
తాస్మదుభయమూర్తిగ సమర్పాత్ముఁడైతి.

౫౮

ఈ పయోధితరంగమ్మ్ల లింతవఱకు
పరుపులై వచ్చి యొడ్డున విరిగిపోవు
ఈ యనంతనై ల్యమ్మ్ల తా సిచట సిచట
తెల్లని కరళ్ళలో వచ్చి తేలిపోవు.

ఈ యనంతశూన్యమును నైల్యించె నెవఁడు
ఆ మహానై ల్యమును దిగంతావృతమయి
ముంచుకొను వార్థిఁ బ్రతిఫలింపించె నెవఁడు
నన్ను నీ వార్థితటి సల్పినా డెవండు.

ఈ యనంతనై ల్యమ్మ్ల నా యీ శరీర
మందు వ్యాపించె నా జన్మమాది

౫౫

సుకము ఫలమునందు వ్రాసికొని యెవరు
పుట్టికో వారికి వసంతము సుమనోజ్ఞ
మైనఁ గాసిమ్మ్ల నాకు నీ వన్న మేను
జలదరించున ఓయి! ఆషాఢజలద!

నిను మదీయగిరాం వీథి నలిపి శైవ
సాంధ్యతాండవ నూపురస్వనము లొలుకఁ
జేసితిని నీవు మింటికి ఛ్ఛితికి నేను
కవులమైతిమి హృదయముఃఖములు పాడ.

నీవు జగమునఁ జీకట్లు నిండఁజేయ
వెలుఁగు చొరరాని యింటిమూలలకుఁ బ్రాకి
ముసుఁగు దుప్పటిలోఁ గన్నుమూఁతవెట్టి
పొదలు పెనుచీఁకటిని శాంతి వెదకికొందు.

౫౬

ఇది ప్రసవజన్మ మెత్తిన దిదియచాలు
నన్ను నవహేనునిగళ బంధములచేత
దనయెడకు లాగికోబట్టు త్రాళ్లగూడ
నేటికో నన్ను బంధించ నింత తివుము.

ఇది యొకడె బంధ మసి మది నెంచికొంటి
గాని యీ రెమ్మ యీ కొమ్మ దీసిచివర
పొలుచు చివురులు పిందెలు పో యివెల్లి
నన్ను లాగజూచెడిని బంధములు వేసి.

సిక్కముగ ననతిక్రమణీయమైన
దైవమను నూగ్ణనాభికృతమగు చెట్ల
వాగుర దగులొక్కని కృతమహాగసుండను
వెలికి లోసికె గాక తపించు చుంటి.

ప్రేమగీతాలు

౫౭

అసలు నడిసంద్రమందు గేహంబుకట్టి
యీ తుపానుల గసి భీతి యేలపొంద
ఒక్కవేళ యీ వార్నిధి యుబికివచ్చి
నన్ను ముంచునే యని యనుకొన్న నేమి.

నాగృహము గుర్తుగా నున్న నావికులకుఁ
దొలుతరోజుల మనసులోఁ గలకెగాసి
ఈ మహావార్ధి కదియు తుదా! మొదల గ
ణించుకో నొండు రెండు కన్నీటిబొట్లు.

ఇపుడు బిట్టుగ రేగెడు నీ తుపాను
క్రమముగాఁ దగ్గిపోవును కాక యేమి
చేయఁగల దూరకే పొంగి శిశిరమైన
కెరటములమీఁద నన్ను నూగించు నేమి!

ఎట్ల యెదురుగఁ దోఁచెను కొట్లవచ్చి
నట్ల కోసిన కొండకొమ్మనఁగ నీ శ
రత్నమయ కించి దసితనీరదము వాయు
పథముకడ దాఁకి తారకాపథము మిగిలి.

క్రాన్ను కొమ్మలలోనఁ జీఁకఁటులు ముదిరి
ముడులుపడి నేలపై రాలి పడినయట్లు
నీలచిక్కణములు చల్లనీడ లొలసె
మఱుల నిట విశ్రమింపఁగ మనసుపుట్టు.

పొద వెలికివచ్చినట్టి లో నిదుర వోవు
శ్వాపదము కాలిగోరునా వరలు మొగిలు
చాటుబడి యర్ధనిస్పష్ట చంద్రరేఖ.
నా యెద సమాశ్లేయించు పునారిరంస.

౫౯

ఈ విశాలము నందనోపేత మమృత
దంబు సుఖనిధి స్వర్గఖండంబు దీసి
మృను హృదయమందు నేన నిర్మించుకొంటిఁ
గడు నదివ్యవస్తువుల సంఘటన పరచి.

ఈ మయూసర్మిత స్వర్గసీమయందు
నిఖిల పర్ణసుందరతర స్నిగ్ధమైన
హరిఛనుఃఖండ ముదయించె నా ధనస్సు
చివరలును వానజల్లులచేతఁ గరగె.

నా స్వరుత్తమశ్రేత్రసంతతులు రాజ
నాలు పండెను తోలివిత్తనాలు పండె.

౬౦

మన వివాహాని కచ్చుపోసినదిసూవె
సకియ ముగ్ధవిస్రబ్ధ యీ జన్మయావు
నియతభావుఁడనై యొడల్ నిమురఁబోవ
నాయొడలు నాలక్తుద చాచి నాకఁజొచ్చె.

తరచి గిలకొట్టరాదును దరకమీఁగ
డలును చిద్రుపలై వెన్నయు వెలలరాదు
సుప్రసన్న నిత్యము లామెఁహూపు లట్లు
వికృతి రహితమే తత్ప్రకల్పిత పయస్సు.

ఉజ్జి తాఘ దివ్యమ్మలౌ నుభయసంధ్య
లను బరస్పరసేవావిలాస నేత్ర
లగు భవత్సితాపాంగ పయఃప్రవాహ
వీచికాసుఖస్మిత విలోచనుఁడను.

౬.౧

కృత్తమహిష దితిప్రదోన్మత్త మస్త
సిహితమై యసృగ్గాఢాభిపిహితమై వ
లె శివభాధ్యాపదమ్ములు మస్మణమయ్యే
మన యెసంగు పూజా కుంకుమమ్మావలన.

ఒడిగిలఁబెట్టి కొడిపీసి యుజ్వలింపఁ
జేసిన ప్రదీపికాకాంతిఁ జీకటులును
పలపలై కపురారతి వెలుఁగులోనఁ
బొదలె జ్యోతిస్సు లన దేవి పదనఖములు.

ఈ శరద్రాత్రి శైలకన్యా సుహాస
రంజితాత్మలము శివశిరస్సుపూఁద
సగము సిండిన చిన్నారి చందమామ
మొగిలుచాటున వెన్నెల పూసబోసె.

౬౭

వానకోయిలనై నే బిపాసం డగిలి
వృతవినీలాబ్ధిమున నొక్క తొక్కివిచ్చి
ఎండ పలుచని పొర నొక్క యెఱకచాచి
నీకై జూచుచు నుంటి నీ రాక వేచి.

అతి కృశీభూతమగు దేహయష్టిలోడ
నారదాచ్ఛ నీరదముక్త జలకణంబ
నైన నీ వేగుదెంచి న న్నంటినావు
లేమ ! నీ వంటినట్టులే లేదు నాకు.

శిశిర మధుమాసములు గతించి కృసికులు పొ
లాలు దున్నిన నాగేటి చాలులందు
తొక్కలను చామకొసి నీటిచుక్కనైన
నీ మృదుస్పర్శలో మేను సించుకొందు.

3

ఈ చిఱుతము త్తియము చూచి యెల్లవారు
ఏ మహావారిరాశిలో నిది దొరకెను
ఏ మహాశుక్తి గర్భాన నిది జనించె
నను మహాశ్చర్యచేతస్కు లైరి దేవి !

శుక్తిగర్భమ్ను చేసిన సుకృత మేమొ
దివ్య రత్నపరీక్షకుల్ తేరిచూచి
ఇది మహాద్భుత మసిరి యే ద్వీపమందు
చిఱుతము త్తెము లిట్టివి యెఱుగ మనిరి.

మా క్తి కాచ్ఛప్రభల్ చూచి మనుజు లెల్ల
స్వాతి తొలివాన చిను కెంతస్వచ్ఛ మసరి
కాని తచ్ఛుక్తి గర్భసంకల్ప మేమొ
ఎఱిగినది స్వాతిచిను కొకఁడే ! శుభాంగి!

ఓర

అస్మదంతర సంభూతమైన కోప
మనెడు వహ్నిక విసరితి నామెమీాద
ఆమెయును నోర్వుతోో గాలినంత కాలి
ఎంత కటికతనమ్మని యిడిసిసోయెె.

కడగి నా యెద సిండి పొంగారు ప్రేమ
పూర మాయమ మూర్తిపై ధారపట్టి
క్రుమ్మరించితి నామె నట్ట గుచ్చియెత్తి
నీ హృదయ మెంత చిక్కణనిభృత మనియెె.

ఒక మహాసంస్కృతి ఫలంబు నొందువేళ
దలతు నామె నా కాలిసంకెల యటంచు
ఒక మహాసంసృతి ఫలంబు నొందువేళ
మచ్చిరస్థ పూజాసుసుమం బటంచు.

౬౫

కరములందునఁ గరములు కలిపివై చి
ఇట్లు మనమిర్వురము చెట్టు కట్టినాము
చిగురునఁ గొసాకులోఁ జిన్ని చిన్ని పూలు
కాయలును పిందెలును బూచి కాచినాము.

ఈ తరువునందుఁ జివురులు లేఁత లేఁత
పూపమొగ్గలు తావులు బుగులుకొన్న
పువ్వులుగ నన్నుఁజేసి నీవు తరులగ్న
కంట కాకృతివై తివి కరుణమూ ర్తి!

కక

నిరత మీకొండయంచుల దొరలినచ్చు
నెత్తిసోఁతల వేగాన నెగురు నీమ
హంబుశీకన సంతాన మాకసమునఁ
జిఱుత కొనివ్వాన జల్లుతుంపురులవోలె.

తుంపురుల జల్లులందుఁ ద్వినాంపతి ఘృణు
లొలసి కిర్మీరితంబైన వ్యోమసీమ
నైంద్ర కార్ముకఖండ సహస్రమొప్పి
చివుకుతోడిగెను మింట మాఘనతలమ్మ్మె.

నీటిజల్లు తుంపురుల పందిరులలోన
ఇంద్రధనువుల తోరణా లెగురుచున్న
పెండ్లిపందిరి నన్ను భావించుకొనుచు
నాయొడలె నాకుఁ బెలియ దీనాటి పగలు.

ప్రతిదినమ్మును సాయంసరాగసమ్య
జలధరచ్ఛాయలందున నిలచియుండి
అదియ మాకై మఱి యసపింతు నామెచేత
నేను నిన్నె ప్రేమించుచున్నా నటంచు.

మా చిఱుతకంపుల హాసన్మ్ముఖోచితంపు
నెలపొడుపు లేత పలుచవెన్నెల చివుళ్ళ
లోన మాప్రేమ నిశ్చితంబైన యదియ
ఈవిధి దినమ్మునసపించు లేలనేను.

ఆసలుకులోన నెప్పటిదో పురాను
భవ మొకండు మనఃపథిం బ్రాంకులాడి
యిదిగదా నన్నిటుల ముక్తిపదముత్రోవ
వెలయఁజేసినదని యసపించుచుండు.

౬౮

నేను మాయమ్మయొడిలోన నింతవాడ
నైన యప్పుడు నాలోన నీయఖిలమిమిడి
యుండెఁగావలె నేటి కిట్లుబికినచ్చి
చిత్ర చిత్రభావాకృతుల్ చెలువుమిగిలె.

పాడుటకు మున్ను కంఠగర్భమున నెఱుఁగ
రాక యవ్యక్తమై యున్న రాగమట్లు
నిభృత చికఱణమూర్తులు నీవు నిసువు
లిన్ని సుఖములుదాగినా కెటులదేవి!

అస్మదీయ హృదబ్జనాభాంతరమున
బీజరూపమ్మ్మగానుండి విశ్వమింత
ఇది బహిర్గతమగుదాఁక యెఱుగలేన
అంతయవ్యక్త శిశుమూర్తినైతి నెట్లు?

౬౯

ఇవి యధా కంఠనిర్గతం బవి తధావి
లిఖితములు ప్రేమగీతెముల్ దేవి ! నీ య
పాంగ రేఖాచల న్మందహాస వాహి
నీ తరంగాల నాదమగుండియ చలించి

ఈ విశాల కృష్ణాతటి నీ విలాస
మృణుశబల శారదాంబు సంపదలఁ గదలు
లాడు జనిలి నావలకు సామ్యము కుదుర్తు
నీ ప్రశాంతాస్మ దుభయమూర్తి ప్రధలకు.

ఇది విచిత్రమ్ము నాకు నాకే మదీయ
హృదయమున నన్ను నే ప్రతిష్ఠించుకొనుచు
స్నిగ్ధ దేవతామూర్తిని నేన పూజ
చేసికొందు నన్ను వరలష్మీదయితుని.

౭౦

ఈ యనంత ప్రయాణమ్మున నేగుచుంటి
నా ! ప్రతి మలుపునందు నీవై యిడె కను
మింత దూకమ్మున వచ్చినా వీవటంచు
జ్ఞాపకము నాకు చేయుచున్నావు దేవి !

ప్రతి మలుపునందునుం జానపదుల బాల
వలె నసంస్కృతములు రాగివైన కేశ
ములును నివ్వెఅవోవు దృక్కులును ధూళి
పిహిత దేహమ్ముతోడఁ గన్పించుచుంటి.

కనులఁ బొడిచితి వీ యనాగరకజాన
పద కుమారికామూర్తివి ప్రథమమందు
నేను నివ్వెఅవోతి నూహించుకొలఁది
నా కనుగొలంకు నింపుచున్నది జలాన.

౭౧

ఇది ప్రతినపూనితిన ప్రవాహింపఁజేతు
సి యడుగుదమ్ములందు ననేక నాక
వాహినులు వాని నీరముల్ ప్రాశనమ్మొ
గాఁగ భావ్యాంధ్రదేశ సత్కవుల కెల్ల.

మధుర హైమచ్ఛదాభిరామయును మదవ
తీరణన్నాపుక ప్రేంకృతి ప్రశస్త
కూజితయు నైన హంసిపైఁ గూరుచుండి
భావి శాతవాహనూర్తివి ప్రజ్వలింతు.

ఆ సరస్వతి నిన్ను జిహ్వాగ్రసీమఁ
దాండవింపించినట్టి విధాత్రీమూర్తి
నన్ను వాసృష్టి సేమియనంగ గలరొ
మన శిశువులైన భావిసంపన్న కవులు.

౭౨

అమృతకేశీరహహో నాథుఁడైన యపుడు
నీ చెవుల నూదుచుండు ననేక ప్రేమ
గీతములు నీవు విని యరమూత కనులఁ
బ్రతి ప్రణయగీతమున కనుమతి నొసగెదు.

నేను వినిపించుచునె యుందు నీ కనులవి
మొగ్గలును బోలె నిదురలో మూఁతపడును
ఆ ప్రణయగీతి యానాటి కనుమతింపఁ
బడక మరునాటికై యాపఁబడును దేవి!

శరదమల మేఘమగు నాకసంపు సరసి
శాంతమై తేలియాడెడు చందమామఁ
బోలె నేకదృక్కులను నీమోముకనుచుఁ
గనుచు నేను నిదురపోదుఁగా వలయును.

23

'బాపిబావ' లేఖయొకండు వ్రాసినాడు
నేను ముక్తాచ్ఛభాగమధ్యాన వెలయు
హరి విసీలనాయకమణి నంట సితస
రఃప్రదేశ మోలేందీవరంబు నంట.

అతఁడు మధువాక్కునగు పరిహాసకాఁడు
కించిదరుణ కపోలము కెలని పుట్టు
మచ్చ నఁట శేక స్త్రీకుచమండలమునఁ
గరగుటకు సిగ్గువడు చూచుకంబు నంట.

హరిమణీందీవరమ్ములు నచ్చమైన
పుట్టుమచ్చయుఁ జూచుకమ్ము సివి నేనె
ఆ శబల నర్ణనర్ణితమ్మైన దేదో!

౭౮

ఊహాపై నూహ లల్లి నే నొక్కరుండ
నున్నయప్పుడు బంగారు చిన్ని మేడ
బురుజు లొక్కటియా! సర్వమును మహాంధ
కారమున భావవీథిలోఁ గట్టుచుంటి.

ఆ విలాసైకరమ్య సౌధాగ్రసీమఁ
బైడిగోలుసుల యుయ్యాల పట్టెమంచ
మందున సుఖైకతల్పుఁడనై మహాంధ
కారమున సుఖస్వప్నముల్ గాంచుచుంటి.

బహుళజన్మాత్త సంసారభద్రమైన
ఒకవెలుఁగు నామగుండెలో నొదిగియుండె
ఆ వెలుఁగు సోకి నామేడయంత కనగి
పడతి! నే సింతలో దిశాంబరుఁడ నైతి.

౭౫

ఒక్కయప్పు డీ మేను మహోన్నతంపు
పర్వతమువోలె మిక్కిలి భార మగును
మఱియొక్కప్పుడు నవసుమభార కుసుమ
సదృశమై గాలిపాలలో జారిపోవు.

అది మహాపర్వతమువోలె నమితభార
మైన వేళల నాకు భయంబులేదు
గాలిలోఁ బూవువోలె నెగురు
వేళ నాయాత్మ యిది భయావిష్ట మగును.

ఉండి యుండి యే వేళనో ఒక్కమరణ
మనుచు లేక యెందో రుజ యనుచు లేక
కప్పురమువోలె నీ మేను కరగిపోయి
చనునో యే నిదియో మేలుకొనఁగఁబడక.

౭౬

పలుకరాని జ్యోతిస్సు నా పరిణయ మెల్ల
గావ్యరూపమ్మ్నగా నిల్లుకరుగఁబోసి
పరిశయకాల సిగూఢగర్భమ్మ్నానందు
దీని యాకృతిఁగూర్చి చింతించు చుంటి.

ఈ మహాద్వైతభావమిదిఁత కుదిరి
కుదురనీయద యేలో నా హృదయశాంతి
ఈ సుకావ్యాకృతిం గుదియించివైచి
దివ్యమగు జ్యోతిగా సమర్పింప నెంతు.

విగతతృష్ణుని నన్నింత వెక్కిరించు
నీ మహాతృష్ణ

౭౭

ప్రకృతిసిద్ధమ్మ్నగా నాకు నర్షబుతువు
చరమసంధ్యలు నవి మనోఽజ్ఞమున కెక్కు-
నా మనస్సు సమ్మర్దజనమ్మ్ నెడలి
హృదయ కుహరమ్మ్నలో శాంతి నెదకికొనును.

ఉదయసంధ్యలకన్న నా కూహాసేయ
గాఁ జరమసంధ్యలే భానగర్భితములు
గాఁ గనంబడు నీ మొగిల్ కడల మెరసి
కనకగిరిసానువులఁబోలెఁ గానిపించు.

శ్రీ మధురమూర్తులును చిరంజీవులైన
యట్టి వత్సలాసౌభగు లమృతపాణియ
వారిరాశిసి పుడిసిటఁ బట్టినాను
ఎటోఁగిన జనమ్ము సిన్వోఅయే భజింప.

సభృత మస్మద్ధృదబ్జమ్ము నిండియున్న
పాణియతేజ మా పుణ్యదంపతులయెడల
సాభిలాషమై వాఁపాణివాహాములుకట్టి
నమృతమయయములు స్నిగ్ధభావాలసములు.

అతిపవిత్రిమ్మ యగు పాణియమ్ము నెడల
నింత సుస్నిగ్ధుఁడైన న న్నీవు నూత్న
మధుర మధుర కటాక్షసంపదలఁ జూచి
నన్ను దివ్యుసఁ జేయుచున్నావు నరుని.

౭౯

మధుమధుర మంజునర్ణ గుంఫనము కల్గి
ప్రకృతి దివ్యార్థ సూచ్యభావమ్ము కలిగి
పరగు కల్యాణివై బొడఁబడిన తెలుఁగు
పాటయొక్క-టి నీదు రూపముగ మారె.

ఈ సుకవినైన నా జన్మ మెల్ల దేవి!
అచ్చపుఁ దెలుంగుపడఁతి వైనట్టి నిన్ను
మఱల నా తేనెపాటగాఁ గనఁగఁబోయఁ
ద్వత్పదార్పితమ్ముగ నేను ధారవోతు.

౮౦

నాకు నక్షత్రముల దర్శనంబునలన
నీ పవిత్రసేవావేళ సరిసిపోయె
హృదయపద్మంబు పాపభూయిష్ఠమును ట్లు
ధాభిభూతమ్మ్ము నా బ్రీదు కరయుకొలఁది.

పొలఁతి మనపెండ్లి కఁట సాక్షిభూతుఁడైన
గార్హపత్యాగ్ని మఱుల నా కరమువెంట
నక్షతలచేత హవ్యకవ్యములచేత
నర్చితుఁడు కానలేద యే మనఁగనలయు.

మూఁడువహ్నులు నర్చితంబులుగఁ బొందఁ
దగిన వఁటవె ! సావిత్రివర్త్మంబునందు
మెఱయు తారకాపదముల మేలిస్థితులు .

౮౧

శివజటాకృతి శ్యామలచ్ఛవిఁ దనర్చి
కోసదేరి యీ సుస్నిగ్ధకోమలంబు
నవజలదమూర్తి చరమసంధ్యను శిరస్థ
తరుణ శశిరేఖచేఁ బవిత్రంబొనర్చు.

చరమసంధ్యయుఁబలె ఫాలచంద్రరేఖ
నీలజలదకేశ ప్రసూనజాలమధుర
మూర్తి మత్కులపాలిక ముగ్ధహృదయ
ఈ చరమసంధ్య నన్నె యూహించుచుండె.

నీవు వేసఁగినదివోలె నీ జనుస్సు
లాసి కేగితి సాగరుఁబోసి నేను
కల్పితోహ తరంగలఁ గదలి కదలి
మఱల మఱల నాలో నేనె తిరుగఁబడుదు.

సాధు జలసరిత్సాగర సంగమమ్ము
లోని మన నాఁటికలయికలోని నాదు
నాక్రమణ నీదు నొదుగుట యందమైన
యీ నిశావేళ నేను నూహించుచుంటి.

౮3

ఈ మధుకపూర్ణిమా యామినీ మనోజ్ఞ
వేళలో నీవు పరచినవెల్ల సైజ్ఞ .
పై నఁబడుకొని మీలితమ్మైన లోచ
నములతో నిన్నె మనసులోనఁ గనుచుంటి.

ఇంతలో నాపయిసఁ బుష్పవృష్టి కురిసె
నవ్యమృదుమల్లికా వాసనాతరంగ
గుమ్మ్ మని వచ్చి నా హృదయమ్మ్నుదాఁక
నాచికొన్నది ఘ్రాణేంద్రియ ప్రవృత్తి.

కనులు తెరచితి నీ ముగ్ధకరమునుండి
నాపయినఁ బూలురాలుచున్నవి విముగ్ధ
హృదయుఁడను రాలుచున్న పూలేరి పొదివి
కొంటిఁ గవుఁగింట ముద్దిడుకొంటిఁ బెదవి.

౮౮

ఇదియు మార్గశీర్షపు శుక్లవిదియ హైమ
శైలతనయా హృదీశ్వరమౌళి కృత మ
హాభిషేక శైత్యమ్మున నపుడె విరియఁ
జల్ల మొదలిడె నీ బాలచంద్రరేఖ.

తన్నికట దేశసంస్థైక తారకా వి
ముగ్ధమోహన రేఖలో ముడుతలు పడి
నాదృగంతమ్ము కుంచుకున్నది దిగంత
రములయందు ని దేమి శైత్యములు గ్రక్కు.

ఈ మహాశీతమునయంచు నేమొ నాగు
గళవిలీన స్వరమున గద్గదిక వొడము
నస్మదీయ దేహామున రోమాంచమొదవుఁ
జలితలోచనముల బాష్పములు స్రవించు.

౮౫

మఱలఁజూడు నవాషాఢ మరుగుదెంచెఁ
దరుణ చిక్కణ శ్యామలాబ్దములతోడ
మఱల మేఘుని యొడలు శంపాప్రగాఢ
ఘన పరిష్వంగములయందుఁ గాంతిపొందు.

అస్మదీయ వినీలదేహమ్ము కూడ
మత్కులాంగనా బాహుహైమచ్ఛవి సుప
రివృత మయి రమ్యమోహనాకృతి వహించు
నన్ను నట సిగ్గు పుచ్చుచున్నదియుఁగూడ.

నాకు శంపాలతాంగి సౌందర్యరాశి
నన్నుఁజూచి యీ శంప సౌందర్యమూర్తి
వనుచు నగి పరిష్వంగించు.

లే

ఓయి ఆషాఢజలమండ! ఓయి!! నీకు
నాకు సామ్యమ్మ్ము కలదు విన్నాపఁటయ్య
నావలెనె నీవును గులాంగనను గుఱించి
ప్రణయ సుకుమారగీతముల్ పాడుచుందు.

నీ మధురగీతములు నిసి నేలయందుఁ
బులకలునుబోలెఁ బచ్చనిమొలక లెత్తు
నా మధురగీతములును విన్నట్టివారి
ముగ్ధహృదయాలు క్రొంగ్రొత్తమోసు లెత్తు.

నీ యురుము విప్రలబ్ధలౌ నెలఁతుకలను
గళవళింపించు నట్లు నా క్రుగ్గీతి
కలును నసధర్మ్మలకు బాధ కలుగఁజేయు
ఓయి నీవలె నీలదేహుఁడను నేను.

౮౭

నీవు నా మనస్సున నిల్చినావు దేవి !
నా మనసు గోతులను శాకదామనోజ
చరణమంజీర నికషరంజత్క్వణాంక
వలితములు నా ప్రణయగీతి వంపుతిరిగి.

నీవు నాగుండెఁ గదలించినావు దేవి !
దేవి ! తత్రత్యు లగు సర్వదేవతలును
అనభిహితములు హాస్యకన్యములుపొంది
నా యకర్మస్థిత క్షమించినాను దేవి !

నీవు నామేనఁ బెనవడినావు దేవి !
నా తనూలతపైన మాన్మథవిలాస
చిహ్నములు తోఁచి నా దీర్ఘజీవితమ్ము
మన పరస్పర ప్రణయాంకమును నహించు.

౮౮

తత పురాకృత కర్మానుగతి మదీయ
భాగ్యము వినిర్ణయముచేయు బ్రహ్మముదల
ననుసరించిరి నాము పిత్రాను లగ్ని
సాక్షికంబుగ నిన్ను నా చానఁజేసి.

అస్మదీయ పురాకృతమైన పుణ్య
మింత యసి యిట్టి దని నాకు నెఱుఁగఁబడసి
వేళలో నీవు మత్కాంతవిదళన క్రి
యార్థ కల్పితశిల వసి యాడుకొంటి.

కర్మసిద్ధాంత మవగతగతిఁ జరించి
నా సుకృత మూర్జిత మ్మన్న జ్ఞాన మొదవి
ఈ మహానంద కృప స్వర్గామ మంజ
లి ప్రణీత మందాకిని శ్లేషణింతు.

౮౯

మన్మనోజ్ఞతనూ వినిర్మాణకలిత
భూత పంచీకరణవేళ మొగ్గుపడి ర
మ్మ్ని కావలెఁ గాక యీపాఢగతిన
కంబుదున కేల నా హృదయంబు కరగు.

ఈ జలదు డింతకును మున్నె యెన్నొపొందెఁ
గానుకలు మద్గిరాంవీధికలఁ జరించి
ఇతసి కార్ష్ణ్యడనైన నా హృదయపుటము
వీఁ డెటోఁగె నేమొ మటి మటి వెంబడించు.

మున్ను నర్తనశాలాభిముఖుఁడనై మ
హాంధతామిస్ర శర్వరియంచుఁ గీచ
కుండ నయి పీసలోన లీనుండ నైతి
మఱిలఁ దనలోనఁ గలుపుకోఁ దరుమఁజొచ్చె.

౯౦

ఈ ప్రణయగీతి మును పల్క-రించినంత
నాయెడ మహానురక్తయునాఁ బరువులు
పెట్టి వచ్చెడి దిప్పుడు పిలచి పిలచి
నాగళము సన్నవోవుచున్నదియుఁగూడ.

మనము నూత్న నూత్న ప్రణయాంబునిధులందు
ముగ్ధులము సచేలస్నానములు సొనర్చు
తఱిని బహుధాభిలషిత భేదప్రహాణ
మందు నాగీతి పొంగెడి డబ్బివోలె.

ఇప్పుడు ప్రశాంతసంసార నిద్దఱమును
నీవు నే నయి నేనును నీవు నై ప
రస్పరహృదంతరాళ విశ్రాంతి పొందు
వేళ నే మయ్యో నాగొంతు పిలచి పిలచి.

౯౧

నీవు తొలినాఁడు నా మనోసిభృతవీధి
జన్మజన్మాంతర పునీతసంస్కృతియా ప్ర
ణీత మానందశకలము నీ మనో జ
లేజ సంస్పర్శకలిమి వెల్గించినావు.

అది క్రమ క్రమ వర్ధితమై దిశాంత
రములు రోదసీకుహర మాక్రమణచేసి
సరగ నా నాగపదప్రతివిష్టపము పెరిగి
నైకతారకాపథములదాఁక పోయి.

ఈ యనంతవృద్ధికి విసుగెత్తి తుదకుఁ
గుంచుకొని కుంచుకొని వినిగూఢ మస్మ
దంతరాత్మ ప్రవిష్టమై యందె మఱలఁ
దొల్లిఁ టానందశకలమై తొంగలించు.

మార్గశీర్షాంతవేళ గుమ్మడులు పూచి
యీ యుషఃకన్యకకు నలంకృతులుసేయు
మొగమునను లాగికొన్న దీ ముద్దరాలు
మిహిరకపూ సన్న ముత్యాల మేలిముసుగు.

నా పువ్వుందోటలో లతాంతములు వడలి
కోరడులయందుఁ బూచిన గుమ్మడులనే
సిలుకడలు చేసికొని కేఁగిళులు వడలవు
తోంట్ల జంపతు లింతగాఁ జెల్లవారి.

మంచుదన్నిన నాపోవు మార్గపాశ్వ్
కమ్ర లతికాసతులు ననుఁ గౌగిలించి
నాయెడలు జల్లు మనిపించినవి వింోచ
నార్ధమీలన సౌఖ్యమ్ను లావహించి.

సగము మేఘావృతమ్మగు సగము హరిణ
లాంఛన మనోజ్ఞ శిశిరవిలాస చంద్ర
కావృతమ్మయి యీ వ్యోమ మతివ! మనము
కౌగిటం గ్రమ్మ్మకొని యున్నకరణిఁబోలుచు.

ఈ జలదమాల వ్యాపించి యీ శశాంక
కలిత గగనార్ధభాగమ్ముకైనమ్మ నేను
ప్రేయసీ! నిన్నును మదుకఃపిహితవదన
నాకమించుకొన్నట్లుగా నవఘళించు.

దివ్యగంగాధునీ పరిదీప్త మంబు
ధర సమాక్రాంతము శశాంక తరుణచంద్రి
కావృత మ్మ్మా వియత్పథ మస్మదీయ
ప్రణయచారిత్ర మఖిలమ్ము ప్రతిఫలించు.

ఒక మహాగాఢమును శిశిరోజ్వలంబు
నగు నెద్దో పరిష్వంగమునందు మనల
ప్రాణపంచక యుగళమ్ము వాంఛసేతు
దేవి! దశధాప్రతున్నంబు కావలె నసు.

అప్పు డా సత్యనస్వభిన్నాత్మల మయి
వెలఁది! యీనాఁటి మన ప్రేమబలముచేత
మన భవిష్యత్ప్రజా సుకుమారహృదయ
ప్రణయచరితముల్ పాలించవలయు నసియు.

నీ పరిశాంతాచ్ఛ నిస్తరంగప్రణయ ప
యస్సుధారాశిలోపల నస్మదీయ
ముజ్జ్వలప్రేమ నౌకము నున్నచోట
నున్నయట్లుగ గదలకయుండె దేవి!

అదియు సర్వేచి సర్వాయు వస్మదీయ
నౌక యీయెడ్డు పట్టుకొన్నది సమీర
మొక్కపొర లేదు తెరచాప లూది యూది
చిన్ని గాలిపొగల్ కదల్చితిని నేను.

బహుప్రయాసమ్మునపడి పరనళ్ళుత్రొక్కి
నిస్తరంగ భవత్ప్రేమ నిధరాశిం
జిన్నరితరంగచాలు సృజించినాను
చిన్ని నా నౌక యీ యెడ్డు చేరుటకును.

LIBB103B117

౯౬

లలితశృంగార మధుమాస లక్ష్మ్యైస
నీ విలాసైక పాదచిహ్నాతమసుమ్మ్
నాయెడఁద పూవుతోఁట యనంతకోటి
గౌసుమ పరీమళముల శ్లాఘ్యతవహించు.

ఆ పువుందోఁటను బికమ్మ్ నైన నా సు
మధుర పంచమగీతిలో మణగియుంటి
మీ పువుందోఁటతోఁగూడ నీవు నేను
సకలమైనట్టి యీ ప్రపంచకముతోడ.

అందు నిది యున్న దనుచు లే దనుచు లేక
యున్న దని యుండిలే దని యిస్న గతుల
రమ్యమద్గీత మిది పరబ్రహ్మమో లె
నీ యతిక్రపచేత విచారణీయమయ్యె.

ముఖము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	LIBB103B117
పుస్తకం పేరు	గిరిజమూరుని ప్రేమ గీతాలు
తారీఖు	26 August 2025
ముందు అట్ట	నాలుగు
వెనుక అట్ట	నాలుగు
మొత్తం పేజీలు	99
పెద్ద సైజు పేజీలు	నాలుగు
ఖాళీ పేజీలు	నాలుగు
లేని పేజీలు	
తయారు చేసినది	Anusha
పేజీలు విడదీసినది	Anusha
స్కాన్ చేసినది	Salomi
పరీక్ష చేసినది	THASIN
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపితి	